పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి



నవతెలంగాణ-వరంగల్

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లక్ష్మీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందించిన ఏకరూపదుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య నభ్యసిస్తున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రూ.24 కోట్లవ్యయంతో సుమారు 556 ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడం జరిగిందని, అందులో కొన్ని పూర్తి కాగా, తుది దశలో ఉన్నా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు అందజేయడం జరిగిందని, మహిళా సంఘాల చేకుట్టిన ఏకరూప దుస్తులను పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ వేణి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రంగుకుమార్ తండ్రి రంగుసాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీమంత్రి దయాకర్‌రావు మంగళవారం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. తదుపరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబం ఒకపెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరం అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, పరుపాటి రవీందర్ రెడ్డి, బాషబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమీనాబాద్ ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీలు ఉన్న సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఉన్న ఖాళీల సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్‌పీ. ప్రసన్నలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22 వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు పాఠశాల లో సంప్రదించగలరు.

సెల్‌నెంబర్లలో 9849004967, 9703061779, 9948410004లో సంప్రదించాలని కోరారు.

నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కళ్యాణ్ డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి



నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎస్ ఎఫ్ ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 4న విడుదలైన నీట్‌పరీక్ష ఫలితాలలో 67 మందికి 720 మార్కులకుగాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు రావడంతో పాటు అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఉండటం గమనార్హం. గతఏడాది ఇద్దరికి అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులు ఆల్ ఇండియా ర్యాంక్ రాగా ఈ సంవత్సరం 67మందికి మొదటిర్యాంకు రావడం పై దేశ వ్యాప్తంగా విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయవిచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. నీట్ పరీక్ష 2024 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని సక్రమంగా ఏపరీక్షలు కూడా నిర్వహించలేదని వెంటనే ఎన్టిఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి కొండేటి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేటకు చెందిన వడ్లకొండ శ్రీను కుమారుడు సాయిచరణ్ గతనెల రోజుల నుండి లివర్ సమస్యతో హైదరాబాద్ లోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'నట్టలమందు' పంపిణీని విజయవంతం చేయాలి


నవతెలంగాణ-చెన్నారావుపేట



పిల్లలుకు నట్టల ఉండడం వ లన ఆకలి మందగించడం బరువు, తగ్గడం, రక్తలేమితో బాధపడతారని మండల వైద్యాధికారి సరోజ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి జాతీయ నట్టల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ, ప్రభుత్వా ప్రైవేట్ పాఠశాలల, అంగన్వాడీ పాఠశల్లోని పిల్లలు అందరికీ నట్టల నివారణ మాత్రలు తప్పని సరిగా ఇప్పించాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ నట్టల మందు తినిపించాలన్నారు. 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజీ మాత్ర, 1 నుండి 2ఏళ్ల పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లబెల్లి



పెళ్లి అయిన మూడు నెలలకే వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. నల్లబెల్లి గ్రామంలోని ఈర్ల రమేష్, రమ దంపతుల కుమార్తె వైష్ణవి (26)కి గత మూడునెలల క్రితం ములుగు జిల్లా, వెంకటాపురం మండలానికి చెందిన రెడ్డి ప్రశాంత్‌తో అన్ని లాంఛనాలతో ఘనంగా వివాహం జరిపించిన కుటుంబ సభ్యులు తన కూతురు ఆత్మహత్య చేసుకొని మరణించడాన్ని జీర్ణం చేసుకోలేక కన్నీటిపర్యంతమవుతున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అత్తగారింటి, భర్త వేధింపులు భరించలేక మంగళవారం పుట్టింటికి వచ్చిన వైష్ణవి తల్లిదండ్రులతో గడిపి బుధవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేట ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గంమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

పబ్బు చంద్రశేఖర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని శనిగరంకు చెందిన పబ్బు చంద్రశేఖర్‌కు ప్రకటించింది. 'యాన అప్రజల్ ఆఫ్ కో ఆపరేటివ్స్ వీవ్ ఏవిఎస్ రూరల్ డెవలప్మెంట్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ' అనే సిద్ధాంత గ్రంథం సమర్పించినందుకు చంద్రశేఖర్‌కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి బుధవారం తెలిపారు. ఎకనామిక్స్ విభాగం ఆచార్యులు ఎండి.ఇక్బాల్ ఆలీ పర్యవేక్షణలో చంద్రశేఖర్ తన పిహెచ్‌డీ పూర్తి చేశారు. చంద్రశేఖర్‌కు డాక్టరేట్ రావడంతో గ్రామంలో కుటుంబ సభ్యులు, యువకులు, విద్యార్థులు మిఠాయిలు పంచుతూ సంబరాలు చేశారు.

నగర మేయర్ సుధారాణి అనర్హురాలు

- కలెక్టర్, కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఫిర్యాదు
- నేటి బల్దియా బడ్జెట్‌పై అయోమయం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఆమెను అనర్హురాలిగా ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖదేకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గత రెండ్రోజులుగా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి బిఆర్ఎస్, బిజెపికార్పొరేటర్లు రంగం సిద్ధం చేస్తున్నారు. బిఆర్ఎస్ టికెట్‌పై కార్పొరేటర్‌గా ఎన్నికై సుధారాణి మేయర్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో మేయర్ కాంగ్రెస్‌లో చేరారు. మేయర్ బాటలోనే నగరంలో పలువురు బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఇలా పార్టీ మారిన కార్పొరేటర్లపై ఫిర్యాదు చేయకుండా నేరుగా మేయర్‌నే టార్గెట్ చేయడం గమనార్హం. గురువారం బల్దియా బడ్జెట్ సమావేశముండడంతో ఈ సమావేశాన్ని వేదికగా చేసుకొని బిఆర్ఎస్ మేయర్‌ను అనర్హురాలిగా ప్రకటించాలని ప్రయత్నిస్తుంది. మేయర్‌ను అనర్హురాలిగా ప్రకటించి, కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని సైతం డిమాండ్ చేశారు. లేదంటే సమావేశాన్ని అడ్డుకుంటా మని ప్రకటించడంతో బల్దియా రాజకీయాలు మరింత వేడెక్కాయి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి బిఆర్ఎస్ టికెట్‌పై కార్పొరేటర్‌గా గెలిచి మేయర్ అయ్యాక తాజాగా కాంగ్రెస్‌లో చేరినందునా స్థానిక సంస్థల ఫిరాయింపు చట్టం కింద సుధారాణిని అనర్హురాలిగా ప్రకటించాలని బిఆర్ఎస్ కార్పొరేటర్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్వినితానాజీవాఖదేకు ఫిర్యాదు చేశారు. బుధవారం బిఆర్ఎస్‌కు చెందిన డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ నాయకత్వంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు మూకుమ్మడిగా అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

గురువారం బల్దియా బడ్జెట్ సమావేశం వుంది. ఈసమావేశానికి అధ్యక్షత వహించడానికి మేయర్ సుధారాణి అర్హురాలు కాదని బిఆర్ఎస్ కార్పొరేటర్లు కమిషనర్ అశ్విని తానాజీవాఖడేతో వాదించారు. బడ్జెట్ సమావేశాలను హన్మకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన నిర్వహించాలని సైతం కోరారు. అనంతరం బిఆర్ఎస్ కార్పొరేటర్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కలిసి మేయర్ గుండు సుధారాణి పార్టీ ఫిరాయించినందునా ఆమెను అనర్హురాలిగా ప్రకటించాలని ఫిర్యాదు చేశారు. మేయర్‌పై చర్య తీసుకుంటేనే బడ్జెట్ సమావేశానికి సహకరిస్తామని ప్రకటించారు. దీంతో సాధ్యసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. దీంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు రచ్చకెక్కాయి. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ వెంట బిఆర్ఎస్‌కు చెందిన 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నంమధుసూదన్, 4వ డివిజన్ బొంగు అశోక్‌యాదవ్, 51వ డివిజన్ బోయినిపల్లి రంజిత్‌రావు, 34 దిడ్డి కుమారస్వామి, 37వ డివిజన్ వేల్పుకొండ సువర్ణ, 58 డివిజన్ ఇమ్మడి లోహిత రాజు, 64వ డివిజన్ ఆవాల రాధికారెడ్డి, 40వ డివిజన్ మరుపల్ల రవి, 16వ డివిజన్ సుంకరి మనిషా శివకుమార్, 17వ డివిజన్ వస్కుల బాబు, 32వ డివిజన్ పల్లం పద్మ రవి తదితరులున్నారు.

మేయర్‌పై అసమ్మతి..

మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని మంగళవారమే మున్సిపల్ కార్పొరేషన్‌లోనే బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు సమావేశమై ఈ విషయంపై లోతుగా చర్చించారు. బిఆర్ఎస్ టికెట్‌పై కార్పొరేటర్‌గా గెలిచిన గుండు సుధారాణి అసెంబ్లీ ఎన్నికలయ్యాక కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. పలువురు బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు సైతం కాంగ్రెస్‌లో చేరారు. ఏ కార్పొరేటర్‌పై ఫిర్యాదు చేయని బిఆర్ఎస్ కార్పొరేటర్లు కేవలం మేయర్ గుండు సుధారాణిపార్టీ ఫిరాయించిందని, ఆమెను అనర్హురాలిగా ప్రకటించాలని డిమాండ్ చేయడం గమనార్హం. ఒకానొక దశలో మంగళవారం వీరంతా నిర్వహించిన సమావేశానికి పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు సైతం హాజరవుతారని ప్రచారం జరిగింది. చివరకు కాంగ్రెస్ కార్పొరేటర్లు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లే సమావేశాన్ని నడిపించి అవిశ్వాస తీర్మానం పెట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై మంతనాలు సాగించారు. ఇదిలావుంటే గురువారం బల్దియా బడ్జెట్ సమావేశముండడంతో ఈ సమావేశానికి ముందే మేయర్ అనర్హతపై ఫిర్యాదు చేస్తే బాగుంటుందని భావించి బిఆర్ఎస్ కార్పొరేటర్లు మూకుమ్మడిగా హన్మకొండ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేను కలిసి పార్టీ ఫిరాయించిన గుండు సుధారాణిపైచర్యలు తీసుకోవాలని, బల్దియా బడ్జెట్ సమావేశానికి సుధారాణి అధ్యక్షత వహిస్తే అడ్డుకుంటామని ప్రకటించారు. దీంతో అధికారులు ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నట్లు సమాచారం. సాంకేతికంగా వున్న అవరోధాలపై చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.


జాగ్రత్తగా పరిశీలిస్తున్న కాంగ్రెస్

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో బిఆర్ఎస్, బిజెపి నుండి పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున చేరారు. అలాంటి కార్పొరేటర్లపై బిఆర్ఎస్ ఫిర్యాదు చేయకుండా కేవలం మేయర్ సుధారాణిపైనే ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం, బుధవారం బల్దియా రాజకీయాలపై అంతర్గతంగా బిఆర్ఎస్‌లో మంతనాలు జరిగాయి. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ సుధారాణిని లక్ష్యంగా చేసుకొని అనర్హురాలిగా ప్రకటించేలా ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు.

దీనికి గురువారం బల్దియా బడ్జెట్ సమావేశం వేదికగా చేసుకున్నారు. ఈ సమావేశంపై సర్వత్రా అయోమయం నెలకొంది.

వరి, పత్తి పంటల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి పి.ఉషాదయాళ్



నవతెలంగాణ-పర్వతగిరి

వరి, పత్తి పంటలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.ఉషదయాళ్ తెలిపారు.పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు, ఎస్.జి. తండా, భట్టుతండా గ్రామాల్లో బుధవారం ఆమె పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరి, పత్తిపంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట పైరుగా పెసర, జీలుగ మొదలగు పచ్చిరొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకొని పూత దశలో ఎస్ఎస్‌పి వేసుకొని కలియదున్నాలని చెప్పారు. ప్రస్తుతం వరిలో దీర్ఘకాలిక వరిరకాలకు నారు పోసుకునే సమయం అయిపోయిందన్నారు. ఇంకా నార్లుపోయని రైతులు ప్రస్తుత పరిస్థితులలో మధ్య కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు- జగిత్యాల వరి -2,3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మశూరి రకాలను సాగు చేసుకోవాలన్నారు. ప్రత్తి కొంత మంది రైతులు పొడి దుక్కిలో విత్తనాలు విత్తుకోవడం జరిగిందని చాలి చాలని వర్షపు నీరుతో మొలిచిన మొక్కలకు వేరుకుళ్ళు సోకి మొక్కలు తలలు వాల్చి, ఆకులు రంగు కోల్పోయి, తీవ్రతను బట్టి మొక్కలు ఎండి పోవును.

మొక్కలన్నింటికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు ప్రతి లీటరు నీటికి కలిపి మొక్కవేరు భాగం తడిసే విధముగా పిచికారిచేయాలని చెప్పారు.బెట్ట పరిస్థితుల్లో తామర పురుగు బాగా ఉధతమయ్యే అవకాశమున్నందున 5శాత ం వేప కషాయం లేదా వేపనూనే 5ఎంఎల్ ప్రతి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. సరిపడు వర్షం లేదా తగినంత తేమ లేనప్పుడు మొలక శాతం తగ్గిన యెడల వర్షంపడిన వెంటనే ఖాళీ ఉన్నచోట (గ్యాప్ ఫిల్లింగ్) విత్తనాలను విత్తుకోవాలని ఇందుకుగాను రైతులు తగిన జాగ్రత్తలు, మెలుకువలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ జాతీయ భద్రతా మిషన్ పి.సారంగం, మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్,విస్తరణ అధికారి ఎస్.రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

నేటి నుంచి జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కోసం పిల్లలకు ఆల్బెండజల్ మాత్రలు అందజేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ కేవీ.రమణ, జిల్లా ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జూన్ 20న ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో 1,90, 718 ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ డీవార్మింగ్ గోలీలు ఇవ్వ డానికి జిల్లాలో ప్రతి అంగన్వాడి స్కూల్స్ ,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలందు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లందు పంపిణీ చేయడానికి ఆశా కార్యక ర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖలోని సూపర్వైజర్ కేడర్ సిబ్బంది ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారూ .ఈ మాత్రలు తీసుకున్న ఎలాంటి ప్రమాదాలు ఉండదని ఏమైనా సమస్యలు ఏర్పడితే ప్రతి ఆరో గ్య కేంద్రంలో వైద్యాధికారి, ఆర్‌బి ఎస్‌కే మొబైల్ హెల్త్ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

డిప్యూటీ డిఎం హెచ్వోలు ప్రోగ్రాం అధికారులు డివి జన్ల వారీగా పర్యవేక్షిస్తారని తెలిపారు. విద్య, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ఈ కార్యక్రమము నిర్వహిస్తు న్నామని తెలిపినారు ప్రజలు స్వచ్ఛందంగా ఆల్బెండజోల్ మాత్రలు తమ పి ల్లలకు ఇప్పించి పిల్లలకు నులిపురుగుల వ్యాధు లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు.

బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థి దశలోనే లక్ష్యసాధనే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించుకుని బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఎఎస్ఐ లక్ష్మణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు డ్రగ్స్ పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ శ్రేయస్సుకు ఉపయోగపడాల్సిన యువకులు అజ్ఞాన అంధకారంతో మత్తులో చిత్తుగా మునిగి తేలుతున్నారన్నారు. గ్రామ ప్రధాన కూడలి వద్ద ఐదు ఆరు యువకులు కలిసి సెల్ఫోన్లో చాటింపుతో కాలక్షపం చేస్తూ కాలాన్ని వృథా చేస్తున్నారన్నారు. అంతేకాకుండా చెడు వ్యాసనాలకు లోనై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని బాధ్యతగా ఉండాల్సిన యువత మద్యానికి బానిసలుగా మారి సమీప ప్రధాన రహదారి వద్దనున్న బ్రాండ్‌షాప్ ముందే విచ్చలవిడిగా మద్యం సీసాలను పగలకొట్టి నడిరోడ్డు మీద పడేయడంతో ప్రయాణికులకు వాహనదారులకు అంతరాయం కలుగుతుందన్నారు. ఒకరిని చూసి ఒకరు నేర్చుకునే మం చి కంటే చెడు ప్రభావం సమాజానికి విఘాతం కలిగిస్తుందని సూచించా రు. ఇప్పటికైనా యువత దేశభక్తియు త ఆలోచనలను శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని తల్లిదండ్రులు కన్నకలలను నిజం చేసి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు ఆగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తిని చాటుతున్న వర్ధన్నపేట మహిళలు

- ఏపీసీ, స్టిచింగ్ సెంటర్లు మార్కెటింగ్‌లో జిల్లాకే ఆదర్శం
- ఏపీఎం, ఎంఎస్ ప్రతినిధులను సన్మానించిన డిఆర్డిఓ
- సీసీలు, వివోఏలను అభినందించిన డిఆర్డిఓ కౌసల్యదేవి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణ, మహిళా శక్తిస్టిచ్చింగ్ సెంటర్లతోపాటు మార్కెటింగ్ రంగాల్లో వర్ధన్నపేట మండల సమైక్య ప్రతినిధులు స్త్రీ శక్తిగా ఎదిగి జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యదేవి అన్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సెర్ప్‌ఉద్యోగుల సమన్వయ సహకారంతో మండల సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ ఏపీఎం వేణు నేతృత్వంలో మండలంలోని ల్యాబర్తి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సునీత పాఠశాల అభివృద్ధి పనులను జిల్లాలో మొ ట్టమొదటిగా పూర్తి చేయడమే కాకుండా వారిద్దరి పిల్లలను ప్రభుత్వం ఉన్నంత పాఠశాలలో చేర్పించి జిల్లాకే ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహిళా శక్తి స్టిచింగ్ సెంటర్లలో స్కూలు యూనిఫామ్ కుట్టించి గడువులోపే అందించుటలో వర్ధన్నపేట ఐదో స్థానంలో నిలిచిందన్నారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అన్నిరంగాల్లో స్త్రీశక్తిగామారి తమ ప్రతిభను చాటుతున్న మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, ఏపీఎం వేణు, లేబర్తి అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ సునితలను డిఆర్డిఓ కౌసల్యదేవితో పాటు అడిషనల్ డిఆర్డిఓ, డీపీ ఎంలు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఏ డిఆర్డిఓ రేణుకాదేవి డిపిఎంలు దయాకర్, భవాని, అనిత, ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్, శ్రీనివాస్, సీసీలు గోలి కొమురయ్య, మంజుల, సురేష్, వెంకట్‌లు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సంతో కూలిన ఇల్లు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని కాల్ నాయక్ గ్రామంలో జరుకుల తరోని ఇల్లు ఎదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో నేలమట్టం కాగ భారీ ఆస్తినష్టం వాటిల్లింది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సమయంలో ఈదురు గాలులతో పాటు భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.దీంతో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు పగిలిపోవడంతో రూ.1.50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని తాము సర్వసం కోల్పోయామని ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

బైక్ లు ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన గుండమల్ల సందీప్ బుధవారం ఉదయం పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వరంగల్ కు వెళుతుండగా అదే క్రమం లో అనంతారం గ్రామానికి చెందిన మేకిరి దేవేందర్ లిఫ్ట్ అడగడంతో అతని ఎక్కించుకొని వరంగల్ పోతున్న తరుణంలో ఎదురుగా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర రమేష్ తన ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి ఢీకొట్టాడు.దీంతో సందీప్, దేవేందర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సందీప్ తండ్రి రాజమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై జి. వెంకన్న తెలిపారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

ఎమ్మెల్యే నాయినికి సీపీఎం నాయకుల వినతిపత్రం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ప్రకటిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టీ.ఉప్పలయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గురువారం జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయించాలని గురువారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సీఐటీయూ, టీ ఎమ్మార్పీఎస్ మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం టి ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, అప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో లాగా రూ.21 వేల కనీస వేతనాలు ఇవ్వాలని, కేటగిరి వారిగా జీతాలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. హనుమకొండ, వరంగల్ కార్పొరేషన్‌లో పనిచేసే కార్మికులకు సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి రూ.10లక్షలు అందించేందుకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయించాలన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఈ విషయాలపై సానుకూలంగా స్పందించి కార్పొరేషన్‌లో, అసెంబ్లీలో మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ప్రభుత్వ బడిలో చేరితే ఉచిత రవాణా కల్పిస్తా

- వేలేరు హెచ్‌ఎం బి.లీలాబాయి



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాల ఒక టి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు తన సొం త ఖర్చులతో పాఠశాలకు వచ్చి వెళ్ళేందుకు విద్యార్థుల సౌకర్యా ర్థం ఉచితంగా వ్యాన్ సౌకర్యా న్ని కల్పిస్తానని ఆ పాఠశాల హెచ్‌ఎం బి.లీలాబాయి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం జి.రాజన్న, సీఆర్పీ శ్రీనివాస్‌లతో కలిసి విద్యార్థుల నమోదుకు ఇంటింటా ప్రచారంచేసిన క్రమంలో తల్లిదండ్రుల నుండి పలు వినతులు వచ్చాయని వాటిలో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల 2 కిలోమీటర్ల దూరం ఉండడంతో పిల్లలకు నడవడం కష్టంగా ఉండడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నామని పేర్కొన్నారు. దీంతో ఎంపీఎస్ఎస్ హెచ్‌ఎం లీలాబాయి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పిస్తే ఉచితంగా తానే సొంతంగా రవాణాసౌకర్యం కల్పిస్తానని హామీఇచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం లీలారాణి, విజయ, సుజాత, మాధవి, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో గ్రామాలలో చేపట్టిన పనులకు ఇప్పటివరకు బిల్లుల చెల్లింపులు లేవని, వెంటనే బిల్లులను చెల్లించాలని, లేనియెడల ధర్నా కార్యక్రమాలు చేపడతామని వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, కొప్పుల ఎంపిటిసి మేకల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2021 నుండి 2024 వరకు మండల పరిషత్ నిధులు, ఎస్ ఎఫ్ సి, 15 ఫైనాన్స్ నిధులతో మండల పరిధిలోని గ్రామాలలో 19 లక్షలతో కల్వర్టు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేసి ఎంబి రికార్డ్ చేసి బిల్లులు చేసినప్పటికీ, ఎస్ టిఓలో నిధులు లేక ఇప్పటివరకు బిల్లుల చెల్లింపులు జరగటంలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం బిల్లుల చెల్లింపు చేయడం లేదని దుష్ప్రచారం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 7 నెలలు గడిచిన ఎన్నికల కోడ్ పేరుతో ఇప్పటివరకు బిల్లుల చెల్లింపు జరగడంలేదని అన్నారు.

బిల్లుల చెల్లింపులపై అధికారులను అడిగితే ఎస్టీవోలో నిధులు జమ అయ్యాకే సీరియల్ గా బిల్లులు వస్తాయని తెలుపుతున్నారని, పనులు చేయడానికి తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కోటి రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, తనకు 6 లక్షల నిధులు రావాలని ఎంపిటిసి మేకల శ్రీనివాస్ తెలిపారు. బిల్లుల చెల్లింపుల విషయమై జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు విడుదల చేయాలని లేనియెడల ధర్నా కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

అల్బెండజోల్ మాత్రలు వేయించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-సుబేదారి

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న అల్బెండజోల్ మాత్రలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. 20వ గురువారం జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున తల్లి,దండ్రులు 1 నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కోసం అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈమాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, నులిపురుగుల వలన పిల్లలలో కడుపు నొప్పి, పోషకాహార లోపం, రక్త హీనత ఉంటుందని తద్వారా పిల్లలు చదువు పై శ్రద్ధ చూపలేరని అన్నారు. విద్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని కార్యక్రమంలో భగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఏదైనా కారణాలతో అందుబాటులో లేని పిల్లలకి ఈ నెల 27 వ తేదీన ఇవ్వాలన్నారు. 1 సంవత్సర నుండి 2 సంవత్సరం వరకు సగం మాత్రా, 2 నుండి 19 సంవత్సరంల వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని కోరారు . ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్‌సి లలో పర్యవేక్షిస్తారన్నారు. హనుమకొండలోని బిఈడి కాలేజి పక్కన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12:30 కి ప్రారంభించడం జరుగుతుందన్నారు.

సెప్టెంబర్ 30 వరకు అక్రిడిటేషన్ గడువుపెంపు

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు ఉత్తర్వలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వల మేరకు జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు ఆయిన జిల్లా కలెక్టర్లు తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆ త్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది. ఆ గడువు ఈ నెల జూన్ 30తో ముగిస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వులలో తెలిపారు.

ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కలిసిన టీఎన్జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా వారిని హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు కత్తి రమేష్, రాజేష్ ఖన్నా రాజీవ్, అనూప్, ప్రణయ్, పఠ్విశివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ రాజ్యస్థాపనే సీఐటీయూ లక్ష్యం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కార్మిక వర్గ రాజస్థాపనే సీఐటీయూ లక్ష్యం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. బుధవారం కాజీపేట మండల సిఐటియు ముఖ్య నాయకుల సమావేశం కారుఉపేందర్ అధ్యక్షతన సిద్ధార్థనగర్, ఫాతిమా నగర్ లోని కమిటీహాల్‌లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.24 వేల రూపాయలు ఇవ్వాలని చట్టం ఉన్నా దానిని అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అసంఘటితరంగం పెరగడం వలన చాలీచాలని జీతాలతో సంఘటితరక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని భద్రత కరువై అభద్రతభావంతో అనునిత్యం సమస్యలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే, విమానయానం తదితర పెద్ద సంస్థలను ప్రైవేటీకరించడం వలన కార్మికులకు కనీస హక్కులు కల్పించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండి పడ్డారు. అసంఘటితరంగంలోని కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌వంటి సౌకర్యాలు కల్పించకుండా తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మున్సిపల్, ఆశ, అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనచట్టాన్ని అమలు చేయాలన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పులు చేసి వండి పెడితే బిల్లులు సక్రమంగా రాక వడ్డీలు కట్టలేక మరింత అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిచట్టాలను సవరించి నాలుగు లేబర్‌కోడ్స్‌గా విభజించి యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా ఆ చట్టాలను రూపొందించిందన్నారు. ఆ చట్టాలు అమలైతే కార్మికులకు కనీస హక్కులు లేకుండా, ప్రశ్నించే హక్కు, సమ్మె హక్కు, యూనియన్లు పెట్టుకునే హక్కు, వేతన సవరణ హక్కు వంటి ముఖ్యమైన హక్కులు లేకుండా కేవలం యాజమాన్యంపై ఆధారపడి బతికే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల కార్మికులను ఒక ఐక్య వేదికగా ఏర్పాటు చేసి రాబోవు కాలంలో కార్మికుల హక్కులకై సిఐటియు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సిఐటియు మాజీ నాయకులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ వర్గ పోరాటాలే సమాజ మార్పుకు మూలం అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ఈ దోపిడివర్గ సమాజంలో కార్మికవర్గ లక్ష్యసాధన కోసం, పెట్టుబడిదారివర్గంతో నిరంతరం చైతన్యవంతమైన కార్మికవర్గ పోరాటాలునిర్వహించి, కార్మిక, కర్షక మైత్రి నెలకొల్పి కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక రాజ్యాన్ని స్థాపించి సమసమాజ స్థాపనకు కాజీపేట మండల నూతన కమిటీ పోరాడాలని పిలుపునిచ్చారు.

కాగా సిఐటియు కాజీపేటనూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కారు ఉపేందర్, కో-కన్వీనర్ గా రామంచ సారంగపాణి, కో-కన్వీనర్‌గా ఎండి.యాకూబ్ కమిటీ సభ్యులుగా ఓరుగంటి సాంబయ్య, మంద సువర్ణ, మంద చిన్న, నరేష్, లక్ష్మణ్, రామస్వామి, కోమల, సరూప, రాజేశ్వరి, సరిత, మహేశ్వరి, లక్ష్మి, పర్వీన, సంధ్యలను ఎన్నుకున్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రేవూరి

- 84 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దామెర

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 84మంది లబ్దిదారులకు రూ.84,90,744 లు విలువగల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి బిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంన్నారు. తెలంగాణ ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, ఎంపిటిసి పోలం కపాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, ఎంపీటీసీ గండు రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, బిల్ల రమణారెడ్డి, దుబాసి రాజేందర్, సొప్పరి రాజేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై నిత్యం ప్రజల తరపున పోరాడండి : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్థానిక ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే వరకు విశ్రమించవద్దని ప్రభుత్వ మాజీ చీఫ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం బాలసముద్రంలోని జిల్లాపార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో నిర్వహించిన స మావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మె ల్యేలు నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై చర్చించి వరదలు, తాగునీటి సరఫరా సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లాలని, నగరాభివృద్ధికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరయ్యేలా ఒత్తిడి చేయాలని నిర్దేశించారు. నాడు, నేడు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షమేనని, ప్రజల తరపున పోరాడు తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులుసకాలంలో పూర్తయ్యేలా ఒత్తిడి తీసుకు వచ్చి నాలా, డ్రైనేజీ పూడికతీతలు, పారిశుధ్య నిర్వహణపై సమగ్రచర్చ జరిగేలాచూడాలని, అత్యవసర పనులకు నిధులు కేటాయించేలా డిమాండ్ చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మ రుపల్లి రవి, ఇండ్ల నాగేశ్వరరావు, బస్వరాజు శిరీష, రాజు, అశోక్ యాదవ్, మనీషా శివకుమార్, బాబు,మనోహర్, సువర్ణసురేష్, దివ్యరాణి రాజు నాయక్, రవి నాయక్, మధుసూదన్,కిరణ్,నర్సింగరావు, కుమారస్వామి, లోహితరాజు, రాధికారెడ్డి, సుధాకర్ రెడ్డి స్వరూపారాణిరెడ్డి, పద్మ రంజిత్‌రావులు పాల్గొన్నారు.

మెట్లబావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి

నవతెలంగాణ-వరంగల్

మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని 34వ డివిజన్ శివనగర్‌లోని చారిత్రాత్మక నేపథ్యం గల మెట్ల బావిని పర్యాటక, పురావస్తు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టుటకు గాను మెట్లబావి ప్రాంతంలో అధికారులతో కలియ తిరుగుతూ సాంకేతికతతో సాంప్రదాయమైన పద్ధతిలో చేపట్టాల్సిన నవీకరణ పనులపై ఈ సందర్భంగా కలెక్టర్ చర్చించి పునరుద్ధరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో మెట్లబావి పునరుద్ధరణ పనులకు రూ.50 లక్షలతో చేపట్టే పనులపై ఆరాతీసి, పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.



కలెక్టర్‌వెంట జిల్లా పర్యాటకశాఖ అధికారి శివాజీ,కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు మల్లునాయక్, మల్లేశం, జిడబ్ల్యూఎంసి ఈఈ శ్రీనివాస్, డిఈఓ వాసంతి, చరిత్రకారుడు అరవింద్ ఆర్య తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గాలివారిగూడెం శివారు టీలవాత్ తండా లో గుడుంబా స్థావరాలు పై పోలీసులు బుధవారం.దాడులు నిర్వహించారు ఈ దాడులలో 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా, 50 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకున్నారు,ఐదుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ హతిరామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన నల్ల బెల్లం అమ్మడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అంతేగాక తండాలలో గ్రామాలలో ఉంటున్న యువతకు మత్తుపదార్థాలను దూరంగా ఉంచాలని గుడుంబా ఇతర యశనాలకు అలవాటు కాకుండా చూడాలని తండావాసులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ అదనపు ఎస్సై గంద్ర సంతోష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-సుబేదారి



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకుల సమ్మె కాలంలోని వేతనాలు, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగకార్మికుల సమ్మె కాలంలో చెల్లించవలసిన వేతనాలు ,ఆరునెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని హనుమకొండ కలెక్టరేట్‌లోని జిల్లా గ్రామపంచాయతీ అధికారి లక్ష్మీ రామాకాంత్ కు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐటియుసి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ప్రధాన కార్య దర్శి జక్కురాజు గౌడ్ హాజరై మాట్లాడుతూ గత టి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కార్మికులందరికీ కనీస వేతనాలు ,ఇతర సమస్యలన్నీ మేము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు.

కార్మికులందరూ ఎన్నోఆశలతో ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ , కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలకు వెనుకాడేది లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ అధికారి మాట్లాడుతూ అవినీతిపై పరిశీలించి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు షి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ జిల్లా నాయకులు సారయ్య, రమేష్, సుధాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌ను కలిసిన ఢిల్లీ బృందం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన కూనపులి పటం కథ ఏకైక కళాకారుడు పురాణం రమేష్‌ను బుధవారం న్యూఢిల్లీకి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ బృంద సభ్యులు కలిసి ఇంటర్వ్యూ చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని ఉప జాతులు మీద అధ్యయనంలో భాగంగా సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలప్‌మెంట్ సొసైటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ నుంచి వచ్చిన బృందం సభ్యులు రమేష్ ను కలిసి వివరాలను సేకరించారు. ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ప్రియదర్శిని విజయశ్రీ, డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ రామ్ చంద్ర రెడ్డి, డాక్టర్ వై. చిన్నారావులు తెలుగు రాష్ట్రాల్లోనే పద్మశాలీలకు మార్కండేయ పురాణం చెప్పే ఏకైక కళాకారుడు రమేష్ ను కలిసి సాంస్కృతిక నేపథ్యంలోని పటం నిర్మాణం, కళారూప ప్రదర్శన వంటి పలు అంశాలను, సామాజిక స్థితిగతుల్ని, ఆర్థిక స్థితిగతుల్ని, ప్రస్తుత జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నేపథ్యంపై ఆరా తీశారు. ఇటీవలనే తెలంగాణ సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కారం అందుకున్నట్లు రమేష్ కుటుంబ సభ్యులు న్యూఢిల్లీ బృంద సభ్యులకు తెలియజేశారు.

పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వాలు

ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారు శేషు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతీయస్థాయి రాష్ట్ర స్థాయి పరీక్షలను నిర్వహించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందటం వలన విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారు శేషు అభిప్రాయపడినారు.హనంకొండ లో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందడం వలన 24 లక్షల మంది విద్యార్థులు ఆందోళనకి గురవుతున్నారని విమర్శించారు నీట్ ప్రశ్నాపత్రం లీక్, ర్యాంకుల కేటాయింపులో తలెత్తిన గందరగోళాన్ని ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులలో పరీక్షల పట్ల నమ్మకాన్ని కల్పించాలని అభిప్రాయపడినారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే చర్యలుచేపట్టాలి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేరు. నీట్ పరీక్ష విధానం పట్ల దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ప్రాంతీయభాషలో పరీక్ష రాసే విద్యార్థులకు కూడా న్యాయం చేయాలి వివిధ రాష్ట్రాలలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కూడా పోటీ పరీక్షలను నిర్వహించడంలో వైఫల్యం చెందడం వలన విద్యార్థులు నిరుద్యోగులు పెద్దఎత్తున నష్టపోతున్నారన్నారు.పరీక్షలు నిర్వహించలేని ఉపాధి, ఉద్యోగాలు కల్పించలేని ప్రభుత్వాల వలన విద్యార్థులు యువతకి తీవ్ర అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రహరి గోడను కూల్చివేసిన జిపి సిబ్బంది

నవతెలంగాణ-శాయంపేట

పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మల్టీపర్పస్ సిబ్బందితో గోడ కూల్చి వేసినట్లు పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తెలిపారు. శాయంపేట గ్రామంలోని పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మంగళవారం ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్ లకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు స్పందించి దానిపై సమగ్ర విచారణ చేపట్టి ప్రహరీ గోడ నిర్మాణం కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ బుధవారం మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టి పోచమ్మ గుడి స్థలంలో కట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని కూల్చివేసినట్లు రత్నాకర్ తెలిపారు.



ప్రయివేట్ పాఠశాలలను తనిఖీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలోని పలు ప్రయివేట్ యాజమాన్య పాఠశాలలను విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిర్యాదు మేరకు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం ఈ తనిఖీలు నిర్వహించనట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల పరిధిలో ఎలాంటి పుస్తకాలు, టైలు, బెల్టులు అమ్మకూడదని అలాగే స్కూల్ బోర్డులలో ఐఐటి ఫౌండేషన్, కాన్సెప్ట్ స్కూల్ తదితర ఇతర పేర్లను వాడకుండా రిజిస్ట్రేషన్ సమయంలో ఏదైతే పేరు నమోదు చేయడం జరిగిందో ఆ పేరుతో మాత్రమే కొనసాగించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారి పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎమ్మార్సి సిబ్బంది గిరి, తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్...

నవతెలంగాణ-జనగామ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్ బుధవారం బాధ్య తలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూప్ 1 అధికారి హెూదా లో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సిసిఎస్ ఏసీపీగా, అలాగే ములుగు, మహబూబా బాద్ డీఎస్పీగా పనిచేశారు. అదనపు ఎస్పీ పదో న్నతిపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇం టెలిజెన్స్ ఎస్పీగా పని చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీల భాగంగా వరంగల్ కమిషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టారు.

డీసీపీని కలిసిన ఏసీపీ, సీఐ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జనగామ జిల్లా నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజ మహేంద్ర నాయక్ ను బుధవారం స్టేషన్ ఘనపూర్ ఏసీపి భీం శర్మ, సీఐ ముస్క రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి గ్రా కాంగ్రెస్ నాయకులు మాలోత్ రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఇటీవల కందుకూరి మల్లయ్య, మూడిక కిట్టయ్య, భూక్య దుర్గయ్య అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నిలుబండ గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్ అకాల మృతి చెందారు. బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ డీకొండ వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ విమల సోమాని నాయక్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని సీనియర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు ఏఐసీసీ నాయకులు కేసి వేణుగోపాల్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలోని పాల కుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరామని తెలిపారు. మారుతున్న రాజకీయ సమీకరణలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. 40 సంవత్స రాలుగా పాలకుర్తి చెన్నూరు నియోజకవర్గాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతూ అవమానాలు ఎదుర్కొన్నారని వివరించినట్లు సమా చారం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకు, ప్రజలకు సేవ చే సేందుకు ప్రజాక్షేత్రానికి వచ్చి 2023 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజ యం సాధించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉంటూ విజయానికి దోహదపడిన ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. మారుతున్న రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తల మనోభా వాలు కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది.

ఆర్ఎంపీల ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని కొండాపురం గ్రామంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న కోనేటి రమేష్ భార్య పద్మ ఇటీవలే మృతిచెందింది. తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మృతురాలి కుటుం బానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల కుటుంబానికి ఆర్ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్యాల వేణు, గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బీరు సోమేశ్వర్, నాయకులు వేముల శ్రీనివాస్, చిదురాల మహేందర్, యామ రమేష్, గుగులోతు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ సభ్యుల ఆర్థికసాయం

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన చింతల గాలమ్మ బుధవారం అనారోగ్యంతో మరణించింది. గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, యూత్ సభ్యులు అనూప్,అక్తర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-తరిగొప్పుల

వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి జగ్గ య్యపేటలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అయ్యాల శ్వేత తెలిపిన వివరాల ప్రకారం... జగ్గయ్యపేటకు చెందిన ఆవుల శ్యామ్ భార్య ఆవుల కోమల దంపతులు. తన భర్త గతంలో వేరే స్త్రీతో అక్రమ సంబంధం ఉన్నదన్న ఉద్దేశంతో మానసికంగా విరక్తి చెందింది. ఆమె ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్డుకు ఉరి వేసుకుంది. అటుగా వెళ్తున్న అదే గ్రామానికి చెందిన పురమని బాలయ్య గుర్తించి స్థానికుల సాయంతో ఆమెను కిందికి దింపి ఆస్పత్రికి తరలించే లోపు కోమల మృతిచెందింది. ఆవుల శ్యామ్ వల్లే తన కూతురు కోమల చనిపోయిందని శ్యామ్ మామ బత్తుల కొమరయ్య, తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు శ్యామ్‌పై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

దేవాదుల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



దేవాదుల నిర్వహణ, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి కోరారు. జనసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నీటిపారుదలశాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలో కొంతవరకు సాగు నీరు, వరంగల్ నగరానికి తాగునీరు అందించాలనే ఉద్దే శ్యంతో రూపొందించిందని అన్నారు. దేవాదులకు 60 టీఎంసీ నీటి కేటాయింపు జరుగగా, 2022లో 38.16 టీఎంసీలకు కుదించినట్లు తెలిపారు. దేవాదుల 1,2,3 ఫేజ్‌లల్లో నీటిని లిఫ్ట్ చేయడానికి ఈ నీరు సరిపోవని, నీటిసామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరి నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి ఫేజ్ 2లో సుమారు 31కిలోమీటర్ల మేర నవాబ్ పేట రిజ ర్వాయర్ వరకు మెయిన్ కెనాల్ మంజూరీ అయిందని అన్నారు. తద్వారా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ కింద 28,800 ఎకరాలు, చెన్నూర్ రిజర్వాయర్ 25,500 ఎకరాలు, నవాబ్‌పేట రిజర్వాయర్ 53,400 ఎకరాల ఆ యకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. స్టేషన్ ఘన పూర్, పాలకుర్తి, ఆలేరు నియోజకవర్గాల్లోని లక్షా 7వేల 4౦౦ ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందింతుందని స్పష్టం చేశారు. నియోజక వర్గంలోని రిజర్వాయర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ప్రధాన కాల్వ తవ్వకం, కరకట్ట ఏర్పాటు, కాల్వ లైనింగ్ పనులు పూర్తయ్యాయని అన్నారు. గతంలో కురిసిన వర్షాలకు ప్రధాన కాలువలోకి పూడిక చేరుకుని దెబ్బతినడంతోనవాబ్ పేట రిజర్వాయర్ కు సాగునీరు చేరుకోవడం లేదని అన్నారు. సాగునీరు అందించేందుకు శాశ్వత ప్రాతిపదికన ప్రధాన కాలువకు ఇరువైపులా లైనింగ్, సిల్ట్ తొలగింపు, జంగిల్ క్లియరెన్స్, ఓటీలు, డిఎల్ఆర్లు, తూములు, షట్టర్ల , హెడ్ రెగ్యు లెటర్ల మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ పనులన్నింటికీ రూ. 248 కోట్ల నిధులు, ము ఖ్యంగా స్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ బంజర మట్టు కు రూ. 2కోట్లు, చిల్పూర్ మండలంలో లోతు వాగు కు రూ. 2కోట్ల60లక్షలు కేటాయించాలని కోరినట్లు తెలి పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ దేవాదుల 3 ఫేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యులు, సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని పసరమడ్ల గ్రామ పంచా యతీ పరిధి చంపక్‌హిల్స్ మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే ఓపీ బ్లాక్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులు, ప్ర సూతి గదులను, లేబర్ వార్డు, ఓటీయూ యూని ట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆస్పత్రి వైద్యు లు, సిబ్బందితో సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్య ధోరణిని వీడి సమయపాలన పాటించాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా ఓపీ సేవలు పెంచాలని సూచించారు. వైద్యశాలలో ఔషధాలు, ఇంజెక్షన్ లు, గ్లూకోజ్ బాటిల్స్, కావలసిన తదితర స్కానింగ్ సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. శుద్ధి తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రు ల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. అనంతరం మెడికల్ కాలేజీని సందర్శించి పరిశీలించారు. అన్ని డిపార్ట్మెంట్ల తరగతి గదులను తనిఖీ చేసి, మౌలిక వసతులు కల్పించాలని, ప్రయోగశాలలో సరిపడా ప్రయోగ సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం కోర్టు సమీపంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. హాస్టల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంసీహెచ్ సూపరిం టెండెంట్ మధుసూదన్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం

జనగామ కలెక్టరేట్ : అంగన్‌వాడీల్లో గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్వైజర్‌లతో అంగన్వాడీ కేంద్రా లపై సమీక్షించి ఆయన మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదు శాతం పెంచాలని సూచించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఈ నెల 29 వరకు చిన్నారుల స్క్రీనింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో 0-5 ఏళ్ల చిన్నారులు 23,777 మంది ఉన్నారన్నారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా లభించే ఆహారం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. యాక్షన్ ప్లాన్ ను రూపొందించి, ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని సీడీపీవోలను ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్‌లతోపాటు స్టాక్‌ను నిర్వహించాలని ఆదేశించారు. ప్రాథమికంగా ఐదు కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయల మొక్కలను పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, దానిపై సర్టిఫైడ్ నివేదికను సమర్పించాలని అన్నారు. సఖి కేంద్రాల్లో నమోదయ్యే కేసులను పరిశీలించి, బాలిక సంరక్షణ నేపథ్యంలో గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అందరూ కృషి చేయాలన్నారు. డీడబ్ల్యూఓ జయంతి, డీసీపీఓ రవికాంత్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ రమాదేవి, ఫ్లోరెన్స్ సూపర్వైజర్లు, పోషణ్ అభ్యాన్ సిబ్బంది, సఖి సిబ్బంది, బాలల పరిరక్షణ సిబ్బంది, చిల్డ్రన్ హెూమ్ సూపరిటెండెంట్, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఎఫ్ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-జనగామ



రైతుల భూ సమస్యలు పరిష్కరించకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న చిల్పూర్ మండల తహసీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ చిల్పూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజాసంఘాల నాయ కులు స్థానిక కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. మం డలంలో పెండింగ్ భూసమస్యలు పరిష్కరించాలని, రైతులపై అక్రమ కేసులు పెట్టిన తహసీల్దార్, డీటీలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. చిల్పూరు మండలం కార్యదర్శి సాధం రమేష్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పాల్గొని మాట్లా డారు. ధరణి పోర్టల్ డీఎస్ పెండింగ్ భూ సమస్యలను పరిష్క రించకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టును భర్తీ చేయాలన్నారు. రైతులుకోరిన వెంటనే పహాని నఖల్ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. చిల్పూర్ మండల భూ సమస్యలపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సమస్యలని పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ రిజ్వాన్ భాషాకు అందజేశారు.వ చిల్పూర్ మండలం పెండింగ్ ఉన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యచందునాయక్, సీపీఐ (ఎం) జిల్లా పట్టణ నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, మంగ బీరయ్య, బాధిత రైతులు గుంటి బీమయ్య, రాజకుమార్, రమేష్, పవన్, అరుణపుర్ణ, శీవ కుమార్, రాజు, శంకర్, రాజు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఏఐసీసీ యువ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసి యేష న్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న మాట్లా డుతూ కాంగ్రెస్ యువనాయకుడు రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు 4వేల కి లోమీటర్లు పాదయాత్ర చేసిన నాయకుడని, బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీకి చుక్కలు చూపించి, కాంగ్రెస్ పార్టీకి జలసత్వాలు అందిం చారన్నారని అన్నారు. సీనియర్ ఇనుగాల వెం కటేశ్వర్ రెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, ఎంపీటీసీ గుర్రం రాజు, నీల గట్టయ్య, సింగపురం వెంకటయ్య, పల్లె రవీందర్, కొలిపాక సతీష్, మాజీ ఎంపిటిసి గుర్రం ఫాతి కుమార్, మంద రాజు, మ్యాకల మల్లేశం, ఐలపాక శ్రీనివాస్, మార పాక వసంత్, జీడి రమేష్, జ్యోతి రెడ్డి, చిగురు సరిత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం నియోజకవర్గ కేంద్రంలో బుధ వారం నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వడ్లూరి మౌనిక స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్‌యూఐ నియోజక వర్గ అధ్యక్షులు షేక్ జానీ, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, పార్ల మెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్య క్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడారు. రాబోవు రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించక తప్పదని ఆశా భావం వ్యక్తం చేశారు. పాలకుర్తి మండల ప్రధాన కార్య దర్శి బైరు భార్గవ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, యూత్ అధ్యక్షుడు మదాసు హరిష్, మాజీ దేవస్థాన ఛైర్మన్ చిలువేరు కృష్ణ మూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదేపాక భాస్కర్,బీసీ సెల్ అధ్యక్షుడు బైకని ఐలేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ లోక్ సభ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కాసారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కడబోయిన గణేష్, ఇను ముల నాగరాజు, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల





రమేష్, మహ్మద్ రసూల్, పాండు కష్ణ, పులిగిల్ల వెంకన్న, ఓడపెల్లి రవి, పుల్లయ్య, రతన్ జీ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలో బుధవారం రాహుల్‌గాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్ పార్టీ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్‌గౌడ్, సీనియర్ నాయకులు ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనువాస్, టౌన్ ఉపాధ్యక్షుడు గంధ మల్ల కిష్టయ్య అవధూత శ్రీను, ఎండీ యూసుఫ్, దాచేపల్లి రాజయ్య, అల్వాల రమేష్ మహిళా టౌన్ అధ్యక్షురాలు నీలా కృష్ణవేణి మల్లేష్, మాజీ మెంబర్ గోలి బుచ్చిరాజు ఎండీ జాంగిర్, మచ్చ సుధాకర్, ఎండీ ఆజాం, కొత్తపెల్లి కిరణ్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-జఫర్‌గడ్



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యా లయం పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్తీర్ణత శాతాన్ని పెం చాలని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ రూమ్, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. స్టేషన్‌ఘనపూర్ నియో జకవర్గంలో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, తాసిల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అహల్య, షబానా



నవతెలంగాణ-జనగామ

పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించేందుకు వెంటనే చర్యలు తీసు కోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ షబానా డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జనగామ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఇర్రి అహల్య అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. రోజురోజుకి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సామాన్య ప్రజలు కొనలేని స్థితిలో ధరలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు పందిళ్ళ కళ్యాణి, మోకు భవాని, కొండ వరలక్ష్మి, సీహెచ్ శ్రీలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎం డీఎంపై చర్యలు తీసుకోవాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ఆర్టీసీ భూమిని కబ్జా చేస్తున్న కొందరు ప్రయివేటు వ్యక్తులు, కబ్జాకోర్లకు సహకరిస్తున్న వరంగల్ రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్ స హకరిస్తున్నారని, అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆర్టీసీ ఎండీ సజ్జనర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆర్టీసీ స్థలాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఆర్టీసీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ నిధులు మంజూరైనా పనులు చేయకుండా కబ్జాకోర్లకు దారాధత్తం చేయడానికి సంబంధిత ఆర్టీసీ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆర్టీసీ స్థలానికి ఫెన్సింగ్ నిర్మించాలన్నారు. ఇలాంటి అధికారులను శాఖ సంబంధిత చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కాట సుధాకర్, సాకి నర్సింగం, నల్ల తీగల శీను, తాటికాయల రేణుక, సోమయ్య, బాబు, వెంకటేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ పక్ష నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఢిల్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించండి : వంగపల్లి

నవతెలంగాణ-తొర్రూరు

నేడు వయోవద్దులు ప్రధానంగా పోషణ, భద్రత, వసతి, వైద్య సౌకర్యాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు తెలుసుకుని సరైన రక్షణ కల్పించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగపల్లి రాజలింగం అన్నారు. ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం తొరూరు బస్టాండ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వయోధికుడు వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, హక్కులు, రక్షణ చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రతి



గురువారం సంచార వైద్యశాల ద్వారా ఉచిత ప్రాథమిక వైద్య సేవలను వృద్ధులకు తమఇండ్ల సముదాయాల వద్ద అందించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో వద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ బెడ్స్ ను ఏర్పాటు చేయాలని, పైవద్ధులకు తెలంగాణ ఆర్టీసీ బస్సులలో, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ టూర్ ప్యాకేజీలలో 50% రిబేటు ఇవ్వాలని, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర జిల్లా మండల గ్రామాల్లో తమ కార్యాలయాలను నిర్వహించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవన నిర్మాణాలకు నిధులు మంజూరి చేయాలని, వయోవృద్ధులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ చారి, కోశాధికారి ఎండి. యాకో బ్, సోమారెడ్డి, ఉపేందర్, నరసయ్య, కోటయ్య, వెంకట్ రెడ్డి, వీరభద్రం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీ హోటల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోని బిర్యానీ సెంటర్లు, హోటళ్లల్లో కల్తీ ఆహారాన్ని అందిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ శాంతి కుమార్ ఆదేశానుసారం తొర్రూర్ పట్టణంలోని బిర్యానీ సెంటర్లు , హోటళ్లల్లో ఫుడ్ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే బిర్యానీ సెంటర్లు, హెూటల్స్, రెస్టారెంట్లు సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. వివిధ హెూటల్లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలలో రసాయనలతో కూడిన ఫుడ్ కలర్స్ వాడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. తోపుడు బండ్ల దగ్గర ఉన్న మిర్చి, బోండాలను మున్సిపల్ ట్రాక్టర్ లో పడ వేయించారు. జాగ్రత్తలు తీసుకొని దుకాణదారులపై పెనాల్టీలు విధించి షాపును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నియంత్రించాలన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ వినియోగించినట్లయితే వారికి జరిమానాలు విధిస్తామని షాప్ కూడా సీజ్ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్ నవీన్, జవాన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సీఈవో సస్పెండ్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు కేంద్రంగా పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిన జిల్లా అధికారులు మంగళవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో సీఈవోగా పని చేస్తున్న వెలుగు మురళి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిఎసిఎస్ ద్వారా వచ్చిన విత్తనాలు రైతులకు సబ్సిడీపై అందించకుండా బ్లాక్మార్కెట్లో అమ్మకాలు జరిపినందుకుగాను ఈయనపై సస్పెన్ వేటు వేశారు. ఇదే సంఘటనలో ఇప్పటికే తొర్రూరు ఏవో కుమార్ యాదవ్, మరో ముగ్గురు ఏఈఓ లు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. మురళి సస్పెండ్ తో వ్యవసాయ శాఖలో సస్పెండ్ అయిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. స్థానిక ఆగ్రో రైతుసేవ కేంద్రాలపై పూర్తి విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు. స్థానిక ఎరువుల దుకాణాలలో పత్తి విత్తనాలు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు వాపోతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు.

ఫైర్స్టేషన్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి కాలేజీ ని ఏర్పాటు చేయాలని ,ప్రజల ఆస్తుల రక్షణ నిమిత్తం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వీటి సాధన కొరకు దశలవారి పోరాటం చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాటోతు బిచ్చానాయక్, వేల్పుల వెంకన్న, అనుమాల రమేష్, డి. వెంకన్న, వీరమ్మ, తార రాజు తదితరులు పాల్గొన్నారు.

గుగులోత్ చంటినాయక్కు డాక్టరేట్

నవతెలంగాణ-మరిపెడ



మండల కేంద్రం నీలికుర్తి శివారులోని భజన తండా గుగులోత్ హార్యనాయక్ కాంతమ్మ లా కుమారుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ను సాధించారు. చదువుతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఓయూ ప్రెసిడెంట్గా, గిరిజన కెరటం మాసపత్రికకు తన వంతు సేవలు అందించాడు. ప్రొఫెసర్ బి.సుధాకర్రెడ్డి పర్యవేక్షణలో ఇంపాక్ట్ అఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ జీఎస్టీ ఆన్ ఇండియన్ ఎకానమీ ఇన్ కేస్ స్టడీఆఫ్ తెలంగాణ స్టేట్పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ లభించింది. టీజీ సెట్అండ్ యూజీసీ నెట్ జెఆర్ఎఫ్ సాధించి ఉస్మానియా యూని వర్సిటీ అర్థశాస్త్రం డాక్టరేట్ సాధించారు.

108 వాహన ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్లోని 108 వాహనాన్ని జిల్లా ఈఎంఈ బత్తిని మహేష్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 108 వాహనములు ఉండే పరికరాలు , రికార్డులను పరిశీలించారు. తొర్రూరు మండలంలోని ప్రజలు ఎలాంటి ఎమర్జెన్సీకైనా 108 ను వినియోగించుకోవాలని కోరారు. 108 ద్వారా ఇంకా మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ 108 సిబ్బంది ఈఎంటి. ద్యాగా ఉదయ్ కుమార్, హైలెట్. గంజి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ మెరుగు ప్రకాష్ గౌడ్ తండ్రి మెరుగు భద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా పరామర్శించి బాధిత కుటుంబాని కి సానుభూతి తెలియజేశారు. భద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ నమ్మిన కార్యకర్తలను కాపాడుకుంటానని తెలియజేశారు. మాజీ మంత్రి వెంట జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు ఎంపీటీసీ మెరుగు రమేష్ మాధవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వడ్డే కొత్తపల్లిలోని 220 కెవి సబ్స్టేషన్లో జరుగుతున్న మరమ్మత్తుల కారణంగా ఈనెల 20న గురువారం తొర్రూరు, చర్లపాలెం, ఖానాపురం, నాంచారిమడూర్, పోచంపల్లి, సన్నూరు మరియు ఊకల్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మరియు వడ్డే కొత్తపల్లి, చిన్నవంగర, హరిపిరాల సబ్స్టేషన్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకుకేవలం సింగిల్ ఫేస్ సప్లై సరఫరా చేయబడుతుందని వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని డీఈ మధుసూదన్ తెలియజేశారు. పెద్దవంగర మండలం బొమ్మకల్ సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వి ద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సహకరించాలని కోరారు.

ఘనంగా ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం



నవతెలంగాణ-గూడూరు

ప్రపంచ నేషనల్ సికిల్ సెల్ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ మహబూబాద్ జిల్లా సికిల్ సెల్ వ్యాధి లక్షణాలపె అవగాహన సదస్సు నిర్వహించారు. గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అవగాహన పెంపొందించారు. నేషనల్ సికిల్సెల్ అని మియా సాధారణంగా ఎలా విస్తరిస్తున్న వాటి లక్షణాలు గురించి తెలియజేశారు అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి యమునా ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పేర్కొన్నారు తదుపరి జాతీయ నీలి పురుగుల కార్యక్రమం పురస్కరించుకొని నేడు జరుగునున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్లు భరత్ రెడ్డి, డాక్టర్ ఎడ్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంగుడోత్ కొమ్మలు, యాకయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో సిహెచ్ఓ సీతమ్మ, హెచ్ఈఓ లోక్యానాయక్ లు వై ది సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడ : మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సికిల్ సెల్ అని మినియను నిర్వహించారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానికప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి నాయక్ అవగాహనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనిమియాను నిర్మరులించడానికి ఎంతగానో కషచేస్తున్నాయి. సికిల్ సెల్ అనామియా అనేది ఒక వంశ్యానుగత రక్త రుగ్మాత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారం లో ఉంటాయని డాక్టర్ రవి తెలిపారు. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరంమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువుని సరఫరా చేస్తుంటాయన్నారు. అయితే కొంత మంది లో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్) ఆకారం లోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మామూలుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికి ల్ సెల్ క్యారి యర్లు అంటారు. వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయి తే వారికి పుట్టే పిల్లలకు రక్తకణం లోని రెండు జన్యు వులు వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్య లు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితం 120 రోజులైతే సికిల్ సెల్ రక్తకణాల జీవిత కాలం 20-25 రోజులు మాత్రమే.

అందువల్ల వీరికి తరచుగా రక్తం తగ్గి, కామెర్లు, కీళ్ల దగ్గర, ఛాతి దగ్గర, నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట, చేతులు, కాళ్ల వాపులు, వయసు లో పెరుగుదల జాప్యం, దృష్టి సమస్యలు ఉంటాయి. మన జిల్లాలో మన మండలం సికిల్ సెల్ స్క్రీనింగ్ 40 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారికి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత కుమారి, సూపెర్వైసోర్స్ సుదర్శన్, వెంకటేశ్వర్లు, బాలాజీ, ల్యాబ్ అనిత, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కొరతతో పెండింగ్లో ఉపాధి కూలీల బిల్లులు



నవతెలంగాణ-మరిపెడ

మండలంలో ఎంజీఎస్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది. గత కొంతకాలంగా ఆఫీసులో సరైన ఉద్యోగులు లేక ఈజీఎస్ పనులు నత్తనడక నాసాగుతూ పెండింగ్ లో ఉంటున్నట్లు తెలిసింది, మరిపెడ మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం 17 గ్రామాలకు మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. ఎడ్జెర్ల , గాలివారిగూడెం గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందగా వారి స్థానంలో సీనియర్ మెట్లతో పనిచేస్తున్నారు. అక్కడ కొత్త ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం జరగకపోవడంతో ఉపాధి కూలీలకు పనులు సక్రమంగా జరగడ లేదని వినిపిస్తుంది. ఇదే క్రమంలో తానంచర్లను బురహాన్ పురం ఫీల్డ్అసిస్టెంట్ ఇంచార్జ్గా ఇచ్చారు. 23వేల మంది ఉపాధి కూలీలు పనిచేస్తుండగా వారందరి హాజరు పట్టికలను ఏరోజుకారోజు కంప్యూటర్లో నమోదు చేయాలి కానీ ఉపాధి హామీ కార్యాలయంలో సరైన సిబ్బంది లేకపోవడంతో చేసిన పనులు సకాలంలో బిల్లులు గాక కూలీలకు డబ్బులు రావటం లేదని ఆయా గ్రామాల మెట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అతిపెద్ద మండలం గా మరిపెడ మండలానికి జిల్లా అధికారులు సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని పలువురు ఉపాధికూలీలు ఆరోపిస్తున్నారు. మండలానికి ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లు, 2 ఈసీలు, 2బిఎఫ్ట్ లు,4 ఆపరేటర్లు ఉండాలి కానీ ఉన్న 2 టిఏలు అదనపు బాధితులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆపరేటర్ను ఈ జీఎస్ పనులకు వాడుకుంటూ వారికి సరైన సమయంలో జీతాలు చెల్లించకుండా గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం.సీఎం రేవంత్రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగుల కొరత తీర్చాలని పలువురు కూలీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పోస్టులను వెంటనే భర్తీ చేయాలి : బాణాల రాజన్న

మరిపెడ ఈజీఎస్ కార్యాలయంలో ఖాళీలుగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లాలో మరిపెడ మండలలో44 గ్రామ పంచాయతీలు కలిగి ఉందన్నారు. 44 ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండవలసి ఉండగా కేవలం 17 మందితో కాలం వెళ్లదీయడం బాధాకరమన్నారు. 17 మంది 23 వేల పైగా ఉన్న ఉపాధి కూలీలకు బిల్లులు చేయడంలో ఆలస్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఈజీఎస్కు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కాగితాలపై కాకి లెక్కలు చూపుతున్నాయని చివరికి ఆఫీసులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మనసు రావటం లేదని జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఉపాధిలో ఉద్యోగుల కొరత ఏర్పడిందని రాజన్న విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సకాలంలో కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు.

ఇండ్లస్థలాలు కేటాయించాలని పేదల ధర్నా



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కేసముద్రం మండలం భూక్యారం తండావాసులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో తండావాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2008 సంవత్సరంలో సర్వేనెంబర్ (399) గల భూమిని ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు .తర్వాత కొంతకాలం తర్వాత వాంకుడోతు వెంకన్న అనే వ్యక్తి లోకాయుక్త ద్వారా ఇండ్ల స్థలాలను తొలగించి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, లోకాయుక్త కు వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులకు మాత్రమే ఇళ్ల స్థలాలు ఇప్పించారని పూర్తిగా అన్యాయం జరిగిందని అనేకమార్లు తాసిల్దార్ దష్టికి తీసుకువచ్చిన మాకు ఎలాంటి న్యాయం జరగలేదని ఎవరైతే నిరుపేదలు ఉంటారో వారికే ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు పొందిన వారు భూములు ఇండ్లు ఆర్థికంగా బలపడి ఉన్నారని మా తండాలో ఉన్న నిరుపేదల గుర్తించి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వారి డిమాండ్ చేశారు .ఈ ధర్నా కార్యక్రమంలో నరేష్ నాగన్న స్వరూప సురేష్, లక్ష్మి తండా యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్స్టేషన్ కోసం సీఎండీ స్థల పరిశీలన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కేంద్రంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం పరిశీలన టిజిఎస్ పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి చేశారు. పరిశీలనలో భాగంగా కేసముద్రం విద్యుత్ సరఫరా గురించి వివరాలు విద్యుత్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు. విద్యుత్ సిబ్బంది అందర్నీ లైన్ మెంటెనెన్స్, ట్రాన్స్ఫార్మర్ మైంటెనెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాల సమయం లో విద్యుత్ పునరుద్దరణ తొందరగా చేసినందుకు విద్యుత్ సిబ్బందిని అభినందించారు.ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్లు ఉండకుండా చూడాలని, రెవెన్యూ కలెక్షన్ 100శాతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ అధికారులు రాజు చౌహాన్ , విజయ్, అనిల్, శ్రీనివాసులు, రాజు, శశిధర్, సబ్ ఇంజనీర్ కరుణాకర్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే ఏఐకేఎంఎస్ జిల్లా కౌన్సిల్ సభను జయప్రదం చేయాలని మద్దివంచ మాజీ సర్పంచ్ కుసుని బాబురావు కోరారు. జిల్లా కౌన్సిల్ సభను జయప్రదం చేయాలని మండలంలోని మద్దివంచ గ్రామంలో బుధవారం గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలని, తక్షణమే ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణా మాఫీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే కౌన్సిల్ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రైతు కూలీ సంఘం మండల నాయకులు గౌని మల్లేశం,మైబెల్లి,ఐలయ్య, వెంకన్న,శ్రీను, యం.మహేష్ తదితరులు ఉన్నారు.

రాజకీయాల దశ, దిశ మారుస్తున్న ఆదర్శ నేత రాహుల్ గాంధీ









నవతెలంగాణ-తొర్రూరు

దేశ రాజకీయాల దశదిశా మార్చుతున్న ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజ శేఖర్ లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ్ యాత్ర తరువాత దేశ వ్యాప్తంగా మార్మోగిపోయిన పేరు రాహుల్ అని, గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్ తనదైన మార్క్తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని సమర్థంగా నిలువరించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో సర్వే సంస్థలు కూడా అంచనా వేయని రీతిలో ఇండియా కూటమి గణనీయ సంఖ్యలో సీట్లు సాధించడం వెనుక రాహుల్ శ్రమ, వ్యూహాలు ఉన్నాయని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మొత్కూరి రవీంద్రా చారి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, మహిళ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత,యూత్ పట్టణ అధ్యక్షుడు బసన బోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గూడూరు మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ట వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి గూడూర్ యూత్ అధ్యక్షుడు బొల్లి కొండ మధు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి ,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు నాయక్, గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య గారు జిల్లా మైనార్టీ కార్యదర్శి రసూల్,జిల్లా సహకారదర్శి వీరస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయినపల్లి సతీష్ రావు, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ నాయకుడు మాదాస్ రమేష్ ,జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల యువ నాయకులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ...

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రవీందర్ రెడ్డి ,మండల సమన్వయ కమిటీ సభ్యుడు కన్నబోయిన వెంకన్న, మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పెసర శివ, కిసాన్సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబరం, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, ఆవుల అశోక్ కుమార్ యాదవ్,నూకల శ్రీనివాస్, వాంకుడోత్ బాలు,ముంజల యాకయ్య పంజరబోయిన శ్రీనివాస్, బండారి యుగంధర్ మందుల ప్రవీణ్ దానబోయిన మధు, గొడుగు మునేష్, తూల లక్ష్మణ్, ముక్తేశ్వర్ లు పాల్గొన్నారు.

గార్ల : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుక లను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తో కలిసి రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, తాళ్లపల్లి కష్ణ, షంషాద్ బేగం, జె.శ్రీనివాస్, బి.హతిరాం, కె.కుమార్ గౌడ్, ఎస్.కె.యాకూబ్ పాష, వెంకటేశ్వర్లు, నరసింహారావు, బాబురావు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం పట్టణంలో భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండీ ఆయుబ్ ఖాన్, మాజి ఉపసర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ ఖాన్, బలు,ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నవాజ్ అహ్మద్, బాదవత్ సుమన్, కమాల్,బానోత్ నరేష్, శ్రీను, ఎండీ అలీం,బోడ విక్కి, విజేందేర్,ముజ్జు,అరుణ్, సేవాల్,రాకేష్,యశ్వంత్,ప్రభు, ఎండి నూరోద్దీన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావి భారత ప్రధాని, లోక్ సభ సభ్యులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన సందర్భంగా మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా లక్ష్మి (గణేష్), జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు తగిరి నిర్మలా రెడ్డి, మాలోత్ పార్వతి, పెద్దిని వెంకటేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్ పోతుగంటి సుమన్, ఎర్రిపోతుల మధుకర్ రాజు, రామగిరి వెంకటేశ్వర్లు, బంగారు నాగరాజు, ఏరా హేమంత్, రామగిరి వెంకటమ్మ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, ఎంపిటిసి తిరుమల శైలజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవినాయక్, తగిర సత్తిరెడ్డి, జగ్గుతుండ మాజీ సర్పంచ్ బోడ రమేష్ నాయక్, మూడు వీరన్న, గుంజ వీరస్వామి, భాస్కర్ రెడ్డి, వాసం నాగేష్, చల్ల గోవర్ధన్, మూడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
గురువారం | జూన్ 20, 2024 | www.navatelangana.com

ప్రమాదకరంగా ఉన్న అరేవాగు బ్రిడ్జిని పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని దబ్బగట్టులో ప్రమాదకరంగా ఉన్న అరే వాగుపై బ్రిడ్జిని రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మంత్రి వ్యక్తిగత సహాయకులు కొక్కు ప్రవీణ్ కుమార్,ఆర్అండ్ బీ ఏఈ అవినాష్, బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ పీఆర్ఓ మల్లేష్,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్,యూత్ డివిజన్ నాయకుడు రాహుల్,యూత్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి,రూపేస్ రావు, మురళి పరిశీలించారు. పెద్దపెద్ద గంతలతో ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. మరమ్మతుల విషయంపై ఆర్అండ్‌బీ ఏఈ అవినాష్‌ను నవతెలంగాణ వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించకపోవడం గమనార్హం.



తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించాలి : మంత్రి సీతక్క

- అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి : జిల్లా కలెక్టర్
- 52 ప్రైవేట్ కంపెనీలతో మెగా జాబ్ మేళా..

నవతెలంగాణ - ములుగు

యువత ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశ సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఇంచెర్ల గ్రామం లోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో 52 ప్రైవేట్ కంపెనీలతో ఏర్పాటు



చేసిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... అనేక మంది యువత జాబ్ మేళాలకు హాజరై ఉద్యోగాలు సాధించిన అనంతరం పది రోజులు విధులు నిర్వర్తించి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంతో వచ్చిన అవకాశాన్ని వదిలేస్తున్నారని అన్నారు. కష్టాలను ఎదుర్కొని నిలబడితేనే విజయం వరిస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా 2000 ఖాళీలకు గాను 7 వ తరగతి నుండి ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని అన్నారు. యువత కోసం జిల్లాలో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు సాధించిన 700మందికి నియామక పత్రాలు మంత్రి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి శ్రీజ, డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్, డీఎస్పీ రవీందర్, వివిధ ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలను ముమ్మరం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులు పంటసాగుకు సమాయత్తం అవుతున్నారని, నకిలి విత్తనాల బెడదను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీములు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యాన, విద్యా, ఎస్సీ అభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,43,240 ఎకరాల్లో వరి, పత్తి, మిరప తదితర పంటలు సాగవుతున్నాయని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో 45 వ్యవసాయ క్లస్టర్లు, 45 రైతు వేదికలున్నాయని, విత్తనాలు ఎంపికలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. 11 సహకార సంఘాల సొసైటీలు, 24 ఆగ్రోస్, 42 డిసిఎంఎస్ సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 31 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని తెలిపారు. 10 మండలాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగవుతున్నదని, ఈ సంవత్సరం 625 ఎకరాల్లో పామాయిల్ సాగుకు గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 265 పాఠశాలల్లో మరమ్మత్తు పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 65 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పనులు పూర్తి చేయుటలో ఎందుకు జాప్యం జరిగిందని, 25 శాతం నిధులు కూడా ముందస్తుగానే మంజూరు చేశామని పర్యవేక్షణ చేయాలని డీఈఓను ఆదేశించారు. పాఠశాలలు కూడా ప్రారంభమయ్యాయి, చాలా ప్రాధాన్యత పనులు ఎందుకు నత్తనడకన జరుగుతున్నాయని అన్నారు. నేడు (గురువారం) సమీక్ష నిర్వహిస్తామని సమగ్ర నివేదికలతో హాజరు కావాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ మంజూరు చేసిందని, వచ్చే నెల 15వ తేదీ నాటికి పిల్లలకు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. డీఆర్డీఓ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు కుట్టించే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. జిల్లాలో 125362 గృహాలు ఇంటింటి మిషన్ భగీరథ సర్వే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటి వరకు 81,443 ఇండ్లు సర్వే చేశారని అన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సత్వరం పూర్తి చేయాలని అన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా 23 మంది విద్యార్థులకు కార్పొరేట్ కళాశాల్లో ఇంటర్ లో ప్రవేశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యాన వనశాఖ అధికారి సంజీవరావు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునిత, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరావు, డీఈఓ రాంకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగులో జాగ్రత్తలు తప్పనిసరి




ఉద్యానవన శాఖ జిల్లా అధికారి డి సంజీవరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆయిల్ పామ్ సాగులో రైతులు జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి డి సంజీవరావు సూచించారు. మంగళవారం కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట నుండి వీ వీల్స్ సేకరించి మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన పోలినేని రాజేశ్వరరావు, చిట్యాల మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల సమ్మయ్య, రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన బొంద్యాలుకు మూడవ సంవత్సరం రైతుల ఆయిల్ పామ్ తోటల్లో వి వీల్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1124మంది రైతులు 3394 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని అన్నారు. 2021-22లో 112 రైతులకు 353 ఎకరాల్లో, 2022-23లో 609 మందితో 1878 ఎకరాల్లో 2023-24లో 403 మంది 1164 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటినట్టు చెప్పారు. రెండవ సంవత్సరం నుండి మూడు సంవత్సరం వయసుగల ఆయిల్ పామ్ తోటల్లోనే వీవీల్స్ ను విడుదల చేయాలని తదితర సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సువేన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గండ్ర గౌతమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన అధికారులు,ఏ. సునీల్ కుమార్, డి రమేష్, రైతులు పోలినేని రాజేశ్వర్ రావు ఇంజపల్లి రాజయ్య బల్గురి రాజేశ్వరరావు, బల్గురి తిరుపతిరావు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతితో లాభాలు

వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రాజు




నవతెలంగాణ-మల్హర్‌రావు

పత్తి అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తే దిగుబడి బాగా వస్తోందని మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస రాజు అన్నారు. బుధవారం మండలంలోని నాచారం, ఆన్‌సాన్‌పల్లి గ్రామాల్లో సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనిషా, రైతులతో కలిసి దుక్కుల్లో విత్యనాలు విత్తే ప్రదేశాల్లో క్షేత్ర స్థాయిలో పత్తి చేనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడారు విత్తనం మొలక వచ్చే వర్షపాతం నమోదు అయినందున, త్వరగా ప్రత్తి విత్తనాలు విత్తుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడీపీఓ రాధిక ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నూతన సంవత్సర విద్యా విధానంపై రివైజ్డ్ సిలబస్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సులభతరంగా బోధించడానికి ఆటపాటలతో కూడిన విద్యాబోధనకు బాల్యారంభ దశ, పిల్లల అభివద్ధి పై కార్నర్స్, ప్రీస్కూల్ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూర్వ ప్రాథమిక విద్యాకర దీపిక ప్రియదర్శిని బుక్స్ అందించారు. సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ నేత రాయిబరేలి ఎంపీ రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. కోపం, ద్వేషం, కన్నీళ్లకు వ్యతిరేకంగా నిలబడ్డ నేత రాహుల్‌గాంధీ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోష జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సరైన అవగాహనతోనే సికిల్ సెల్‌ను నిర్మూలించొచ్చు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

సరైన అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించొచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈరోజు ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సికిల్ అనిమియా నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల్లో సికిల్ సెల్ వ్యాధిపై సరైన అవగాహన లేక, గుర్తించడంలో ఆలస్యం జరగడం వల్ల అనేకమంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. బాధితులు వ్యాధి పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని గ్రామాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దుతోపాటు ప్రజాప్రతినిధులు వైద్య అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలు అమలు చేయకుంటే ఆందోళనలే.. : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -ములుగు

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేపడతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ములుగు మండల కేంద్రంలో పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం బుధవారం కొర్ర రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఎలాంటి షరతులు విధించకుండా ములుగు ఏజెన్సీ ప్రాంత రైతులందరికి రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు. పంట



సాయం కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంకా అనేక మంది రైతాంగానికి పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని, వారిని గుర్తించి పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సరైన సాగునీటి వసతులు లేవని, గోదావరి జలాలు ములుగు జిల్లా వ్యవసాయ రంగానికి అందించాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు పరచాలని కోరారు. లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ గపూర్ పాషా, మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, కలువల రవీందర్, గుంజ రమేష్, జన్ను దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు మండలం బండారుపల్లి పరిధి 16 ఎకరాల్లో రూ.47 కోట్లతో జరుగుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయన మాట్లాడారు.

వర్షాకాలంలో పనులకు అంతరా యం ఏర్పడితే బిల్డింగ్ అంతర్గత పనులను పూర్తి చే యాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ నిర్మాణ బ్లూ ప్రింట్ ను పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతి తమకు రోజు వారీగా తెలియజేయాలని అన్నారు. పనులలో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, డీఈ వెంకటరమణ, ఏఈ రాకేష్, ములుగు తహసీల్ధార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి : డీఆర్డీఏ పీడీ నరేష్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జయశంకర్ జిల్లా డి ఆర్ డి ఎ పి డి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వర్షాలు,వరదలు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులు,తహసీల్దార్, ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురవడం,వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. గ్రామ, మండలస్థాయి అధికారులు అప్ర



మత్తంగా ఉండాలని మండలంలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తయారు చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు,మహిళా సమాక్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయపర్చి గ్రామాలలో వరద ఉధృతికి కారణమయ్యే ప్రాంతాలు గుర్తించాలని సూచించారు. చెరువులు, కుంటల పటిష్టతపై 15 రోజుల్లోగా నివేదిక అందించాలన్నారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడిల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్, వైద్యాధికారిణులు స్వాతి, అనూష, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి ఉమ్మల్ల విజేందర్, హేమంత్, నవీన్ రాకేష్, సాయిని రమేష్, గౌతమి, నాగమణి, ప్రత్యేక అధికారులు ఊరుగొండ ఉప్పలయ్య, మండల సమైఖ్య వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గణపసముద్రం మత్స్యశాఖ ఎన్నికలు

- 83 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల ఘనపసముద్రం సొసైటీ పాలకవర్గం ఎన్నికలు బుధవారం ముగిసాయి మొత్తం 778 మంది ఓటర్ల గాను 644 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాలకవర్గం సొసైటీలో మొత్తం తొమ్మిది



మంది డైరెక్టర్లకు గాను 12 మంది పోటీలో నిలిచారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించిన అనంతరం 3 గంటలకు ఎన్నికల అధికారులు కౌంటింగ్ ప్రక్రియను చేపట్టారు. ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన 9మంది డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకోనున్నారు

ములుగు జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించాలని మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుధవారం వేంకటాపూర్ మండల కేంద్రం లో నాబార్డ్ నిధులు రూ.49.53 లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ అంతర్గత తాగునీటి పైపు లైన్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...తాగునీటి పైపు లైన్‌ల లీకేజీలతో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా మరమతులు పూర్తి చేయాలని సూచించారు. వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్ల కలెక్షన్‌లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి పైపు లైన్ నిర్మాణం ప్రారంభించినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైపు లైన్ నిర్మాణంతో 12 వార్డ్ లలోని 450 గృహాలకు సురక్షిత మంచినీరు సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేష్, డిఈ అజహర్ సయ్యద్, మండల ఎంపీపీ బుర్ర రజిత, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత, పోషల అనిత , తహసీల్ధార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

'బడి బాట' ముగింపు ర్యాలీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

బడిబాట కార్యక్రమం ముగింపు సందర్భంగా బడిలో చేరాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో మండల విద్యాధికారి గొంది దివాకర్,మండల నోడల్ అధికారి సోమారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రైమరీ స్కూల్‌విద్యార్థులు బడిబాట కార్యక్రమం ముగింపు సందర్భంగా మండల విద్యాధికారి దివాకర్ ,నోడల్ అధికారి సోమా రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం దివాకర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యాయని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు భవితకు పునాదులు వేస్తాయని అన్నారు.

ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తహసీల్ధార్ తోట రవీందర్, ఎంపీడీఓ సుమన వాణి

నవతెలంగాణ -తాడ్వాయి

వర్షాల పట్ల ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో సుమన వాణి లు అన్నారు. బుధవారం మండలంలోని జంపన్న వాగు పరిసర గ్రామాలైన వెంగళాపూర్, నార్లాపూర్, ఊరట్టం గ్రామాలను సందర్శించి పరిశీలించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని మేడారం జంపన్నవాగు ముంపు ప్రాంతాల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. మేడారం జంపన్నవాగు ఉధతి ఏ సమయంలోనైనా పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి సమాచారం అయినా రెవెన్యూ పోలీస్ మిగతా అధికారులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం లేకుండా వాగుల్లో దిగరాదన్నారు. జంపన్నవాగు పరిసరాల్లోని చిరు వ్యాపారులు, గ్రామస్తులు అప్రమత్తరా ఉండాలన్నారు. ఎంపీఓ శ్రీధర్, ఎంఆర్ఐ పిట్టల సాంబయ్య, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కూతురి ఆత్మహత్య

నవతెలంగాణ -తాడ్వాయి



తల్లి మందలించిందని మనస్తాపం చెందిన కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు జిల్లా తాడ్వా యి మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల భూపతిపురం గ్రామానికి చెందిన కొడెం మల్లయ్య - పద్మ దంపతుల కూతురు అంకిత(14) తాడ్వా యి మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. సెలవుల్లో ఇంటి వద్దనే ఉంది. ప్రతిరోజు సెల్‌ఫోన్ అతిగా చూడొద్దని తల్లి పద్మ మందలించింది. దీంతో మనస్థాపం చెందిన అంకిత ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. చికిత్స నిమిత్తం అంకితను ములుగు ఏరియా హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ ఉవ్వెత్తున దూసుకురావడంలో రాహుల్ కీలకం



హసన్‌పర్తి : 66 డివిజన్‌లో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి బస్టాండ్ ఆవరణంలో ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మేకల ఆనంద్, డివిజన్ యూత్ అధ్యక్షులు తాళ్ల మధు,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, కుమార్. సోషల్ మీడియా మండల్ కో కో ఆర్డినేటర్ బిగుల్లా సురేష్, శీలం పెద్దిరాజు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పెద్దమ్మ రాము, నరసింహులు. కనపర్తి రాజు.బిసి సెల్ అధ్యక్షులు కొండమిది సంతోష్. శీలం రమేష్, గంగన్న జన్ను సురేష్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | జూన్ 20, 2024 | www.navatelangana.com

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏఐసిసి అగ్రనేత లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి కేక్‌కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతోనే నాయకత్వ లక్షణాలను కలిగిన యూత్ కాంగ్రెస్ లకి పూర్వ వైభవం తీసుకువచ్చాడన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, అవనీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ ఉద్యమకారులు రహీమున్నీసాబేగం టిపిసిసి కార్యదర్శి ఈ.వి, శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు విజయశ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, గుంటి స్వప్న, తౌటం రవీందర్, సయ్యద్ రాజాలి, తాళ్ళపల్లి మేరీ, బొమ్మతి విక్రం, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కేయూ మొదటి గేట్ వద్ద ....

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడోయాత్ర ద్వారా దేశం మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పార్లమెంట్లో ప్రస్తావిస్తూ పాలకులకు కళ్లు తెరిపించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. 2004, 2009లో రెండుసార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చినా వద్దని సున్నితంగా తిరస్కరించిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. విశిష్ట గుర్తింపు అయినటువంటి ఆధార్ కార్డు, ఉపాధి హామీ, నిర్భయ లాంటి చట్టాలకు రూపకల్పనలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోల్తి కిరణ్ కుమార్‌గౌడ్, డాక్టర్ సురాసి కృష్ణ, డాక్టర్ తీగల ప్రేమ్‌కుమార్, వరుణ్ బాబు, మమ్మద్ మినాజ్ హుస్సేన్, పసునూరి అరుణ్, లకావత్ గోపి, చందు, ఇస్లావత్, నితిన్, వంగాల వర్షిత్, విద్యార్థులు అజయ్‌కుమార్, రాకేష్, నాగరాజు, వినోద్, రాము పాల్గొన్నారు.

శాయంపేట : మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్న సమయంలో కేంద్ర క్యాబినెట్లో అవకాశం వచ్చిన సున్నితంగా తిరస్కరించిన మేధావి రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ తనపై వచ్చిన విమర్శలు పట్టించుకోకుండా పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా ఎదిగారని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులను సైతం ధైర్యంగా ఎదుర్కొని, జోడోయాత్రతో దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తూ, అహంకారంతో ఉన్న నాయకులకు కనువిప్పు కలిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైనాల కుమారస్వామి, దుబాసి కష్ణమూర్తి, నిమ్మల రమేష్, చింతల రవి పాల్, వలి హైదర్, సాంబయ్య, రఫీ, రాజు, శంకరాచారి, శ్రీను, బిక్షపతి, పాపయ్య నాగేశ్వరరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్.నాగరాజు ఆదేశాల మేరకు 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు అద్వర్యం లో రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం రోజు1న గోపాల్ పూర్ సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ హాజరు అయినారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, గోపాల్‌పూర్ గౌడసంఘం అధ్యక్షులు చింత రమేష్ గౌడ్ , రుద్రోజు మణింద్ర నాథ్ , దూలం పరమేష్ గౌడ్, చిలువేరు శ్యామ్ పింగిలి అశోక్ రెడ్డి , తుపాకుల దశరథం, నలుబల దామోదర్, బూర్ల శ్రీను, మోరె అనిల్, పల్లకొండ విజయ్ సూర్య, భూక్యా రామకష్ణ, ఇమ్మడి సుందర్, ఇమ్మడి రాజీవ్, దేవునూరి కిషోర్, చిట్యాల విజయ్, దుర్గేష్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్‌కాలనీ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని దేశంలో ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడు కష్టజీవుల తోడు ఈ కాలపు ఆధునిక మహర్షి ఈ దేశపు రేపటి ఆశల ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రతిపక్ష నేత ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ54 వ జన్మదిన వేడుకలను బుధవారం 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ 47వ డివిజన్లో బాబూజీ నగర్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా చిన్నారుల ఎదుట కేక్ కట్ చేసి వారికి కేక్ తినిపించి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసిన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు రావుల విద్యాసాగర్ సత్యవరం మధుకర్ గంగుల రాజిరెడ్డి సురేందర్ క్యాప్ రాజు మాతంగి నరసింహ దేవర రమేష్ సాయి రాజు ఈశ్వర్ వంశీ, తంబి, మున్నా, స్కూల్ ప్రిన్సిపల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఆవరణలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని మాట్లాడుతూ నవతరం కోరుతున్న భారత ప్రజల భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ అవుతారని పేర్కొన్నారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి సేవలో నిమగ్నమై ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి పరికరాల వాసు, కిరీటి, అల్వాల్ రవి పాల్గొన్నారు.

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని కొనియాడారు. రాహుల్ నేతత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఏసీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, గొబ్బెట బాబు, సుదర్శన్ రెడ్డి, వనజరాణి, ఎండీ అఫ్రోజ్, చిర్ర మల్లయ్య, గుగులోతూ శ్రీనివాస్, మచ్చ కుమారస్వామి, మచ్చ రమేష్, కోతి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ, పోషాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశ భవిష్యత్తును మార్చి యువతను సరైన దిశలో మళ్లించిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, మల్లెపాక సమ్మయ్య, మండల పార్టీ మాజీఅధ్యక్షులు బర్ల బాబు, మరుపట్ల సాయి కుమార్, మైదం బుచ్చిమల్లు, ఎద్దు రాజు, సమ్మెట రాజు, లెల్లెల యాకకదర్శనం మల్లెపాక సాయిలు, ఇద్దయ్య, రంగు సంతోష్, జోగులపరుశరాములు, ఏలియా, తాటికాయల రాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : తన కర్తవ్య దీక్షతో కార్యనిర్వాహన దక్షతతో, నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం దిశా నిర్దేశం చేస్తు పార్టీని బలోపేతం చేస్తున్న, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి కొనియాడారు. బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,మాజీ సర్పంచ్ కందగట్ల నరహరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మడత కేశవులు,మెట్టుపల్లి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, మాజీ సర్పంచ్ ఇండ్ల రవి,పులి సాంబయ్య, మునుకుంట్ల మోహన్ వెంకన్న,సారంగం, ఆగపాటి రామకష్ణ, తాటికొండ శ్రావణ్, తాటికొండ సాయి, మెట్టుపల్లి బాబు, అప్పల కవిత,తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో బుధవారం పట్టణ అధ్యక్షులు కూసం రామ్ చందర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కార్యాలయంలో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పిన్నింటి సునీల్‌రావు, దారం పూర్ణచందర్, సతీష్‌రావు, నీరటి ప్రశాంత్, ఓరుగంటి శ్రీనివాస్, గురువ రావు, నిరంజన్, సుల్తానా, నరసయ్య, వీరస్వామి, అజయ్, వీరస్వామి, అశోక్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ

వర్ధన్నపేట పట్టణం లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ హాస్పి టల్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ ఆధ్వర్యంలో బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ స్వామి, పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ మానసరెడ్డి, గబ్బెట బాబు, కొండేటి మధుకర్, ఐత ప్రవీణ్, చీటూరి రాజు, ఆరేళ్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మాటాడుతూ త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలపై, దేశ ప్రజలపై ఉన్నదని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏల్ది శ్రీనివాస్, ప్రవీణ్, మోహన్, అనిల్, రాజు, వెంకటేష్,జగన్, వేణుగోపాల్, మునేందర్, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.